# శీలా వీర్రాజు ప్రకృతి అన్వేషి, వచన కవిత్వ కథలకు మార్గదర్శి

## ప్రముఖ కవి నాళేశ్వరం శంకరం

**మన తెలంగాణ/నాంపల్లి :** ప్రసిద్ధ కవి శీలా వీర్రాజు ప్రకృతీ అన్వేషి, సహృదయులు, మధ్యతరగతి జీవన సంవేదనను చిత్రీకరించారు..తన వచన కవిత్వ కథలకు మార్గదర్శి, గొప్ప చిత్రకారుడు అని ఒక రోజూ నగర జీవితాన్ని  ఇతివృత్తంగా తీసుకుని ఒక మళ్లీ వెలుగు అనే కావ్యంగా మలిచారని ప్రముఖ కవి, విమర్శకులు నాళేశ్వరం శంకరం పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాల్ వేదికగా సాహిత్య అకాడమీ పక్షాన  నా దృష్టిలో ప్రసిద్ధ రచయిత శీలా వీర్రాజు జీవితం, రచనలపై నాళేశ్వరం శంకరం ప్రసంగించారు. తన ఆత్మకథను వచన కథాత్మక కావ్యంగా పడుగు పేకల మధ్యజీవితం పేరిట తొలిసారిగా విద్యార్థి ధశలోనే నవలను రచించారు. అదే నవలను వచన కావ్యంగా మలచడం గొప్ప ప్రయోగమని పేర్కొన్నారు.  తెలుగు సాహిత్యంపై చెరిగిపోని కవితాత్మక ప్రయోగశాల ముద్ర శీలా వీర్రాజు అని నాగేశ్వరం శంకరం  విశ్లేషించారు. కార్యక్రమంలో నందిని సిద్దారెడ్డి, ఎం.కిషోర్, ఎస్.రఘు, శిఖామణి, శీలా సుభద్రదేవి, ఎంవి రామిరెడ్డి, ఎస్. నాగమల్లీశ్వర రావు, ఎస్.వేణుగోపాల్ ,అమరవాది నీరజ, ఆచార్య చెన్నకేశవరెడ్డి, ఎం.ప్రవీణ్‌కుమార్, చంద్రశేఖర్ రెడ్డి, బి. సంపత్‌కుమార్, రాపోలు సుదర్శన్‌లు పాల్గొన్నారు.

